స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

**షైన్**
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
ప్రత్యేకతలు
- పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట.
- ఇంప్లాంటేషన్.
- ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
- రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.

డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మెటిక్ డెంటల్ సర్జన్
18-1064, ... 524 001.
ఫోన్ : 0861 - 2340032

# జమీన్ రైతు


a hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

సంపుటి : 79 సంచిక 38 19-9-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

# పురిటికష్టాలు తీరని ప్రజారాజ్యం!

చిరంజీవి ప్రజారాజ్యం పురుడు పోసుకుని మూడు వారాలు గడిచిపోయాయి. అయినా పురిటి కష్టాలు మాత్రం తీరడం లేదు. ఒక రాజకీయ శక్తిగా ఎదిగానని ప్రజలను నమ్మించడంలో చిరంజీవి సఫలం కాలేక పోతున్నాడు. తన పార్టీకి పూర్తి స్థాయి రాజకీయ రూపు, రంగు సంతరించవల్సిన అవసరం చిరంజీవికి అర్థం కావడం లేదన్నది పరిశీలకుల భావన.

ఎన్టీఆర్ ఆవేశాన్ని రాజకీయ అవకాశంగా మల్చుడానికి నాదెండ్ల భాస్కర రావు ఉపకరించాడు. చిరంజీవి బంధు మిత్ర బృందంలో అటువంటి రాజకీయ అవగాహన, అనుభవం కల్గిన వారెవ్వరూ లేరు. ఆ లోపం కొట్టొచ్చినట్లు కనపడి పోతున్నది. ఎన్నికలలో పోటీ చేయాలంటే 294 మంది అభ్యర్థులు కావాలి. వారికి అండగా పోలింగ్ బూత్ స్థాయిలో వేలాది మంది కార్యకర్తలు కావాలన్న నిజాన్ని వారు మర్చిపోతున్నట్లు కన్పిస్తున్నది. హైదరాబాద్ ఆఫీసుకు వెల్లువ వలె వచ్చి పడుతున్న అభిమాన జన సందోహంతోనే రాజకీయం నడిచి పోతుందన్న భ్రమలో వున్నట్లు కన్పడుతున్నది. తిరుపతి సభ తర్వాత ప్రజారాజ్యం చేపట్టిన రాజకీయ కార్యక్రమం ఏదీ లేదు. జిల్లాలలో ఎక్కడా ఆ పార్టీ జెండా ఎగరడం లేదు. రాష్ట్ర రాజకీయాన్ని ప్రభావితం చేసే కీలక అంశాల మీద స్పష్టమైన అభిప్రాయానికి రాలేక పోతున్నారు. తమ మీద వచ్చే రాజకీయ విమర్శలను తిప్పి కొట్టడం అధికార ప్రతినిధులకు చేత కావడం లేదు. సభ్యత సంస్కారాలతో మాట్లాడాలని వారు చేస్తున్న ప్రయత్నం, కార్పొరేట్ కంపెనీల వ్యాపార ప్రసంగాల వలె వుంటున్నాయి. అవి జనం మనసులకెక్కడం లేదు. వైఎస్, చంద్రబాబు వంటి అగ్రనేతల వ్యాఖ్యలను తిప్పికొట్టడం కూడా వారికి చేత కావడం లేదు. మరొకప్రక్క జిల్లాల స్థాయిలో రాజకీయ కార్యక్రమాలు చేపట్టే వారు లేరు. పార్టీ నుంచి ఆ స్ఫూర్తి లభించడం లేదు. తెలుగుదేశం, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయంగా పని


రాజకీయ శక్తిగా ఎదగాలి.

చేస్తుందన్న ఆశతో ఆ పార్టీలో చేరిన రాజకీయవాదులు, చేయడానికి పని లేక గోళ్ళు గిల్లుకొంటున్నారు. చిరంజీవి బృందం మాత్రం రోజంతా మీటింగులతో బిజీగా గడిపేస్తున్నది. ఆ మీటింగులలో ఏమి చర్చిస్తున్నారో ఎవరికీ తెలియదు. చిరంజీవి, పవన్ కళ్యాణ్, నాగబాబు, డాక్టర్ మిత్రా, వినయ్ కుమార్, అల్లు అరవింద్... ఇట్లా కీలకమైన వారెవరూ జిల్లాల నుంచి వచ్చే వారికి అందుబాటులో వుండడం లేదు. ఆఫీసుకు వెళ్తే ఎవరితో మాట్లాడాలో అర్థం కాక నిరాశగా తిరిగి వెళ్తున్నారు. దీనితో పార్టీ మీద రోజు రోజుకు నమ్మకం తగ్గి పోతున్నది. కొత్తగా వచ్చి చేరాలనుకొనే వారు వెనుకాడుతున్నారు.

పార్టీలోకి ఎవరిని, ఎవరు చేర్చుకోవాలో కూడా అయోమయమే. జిల్లా స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో పార్టీకి ఉపయోగపడగల వారెవరు అనే అంచనా వేయడానికి అక్కడ ఎవరూ లేరు. అందమైన డిజిటల్ ఆల్బంలతో ఆఫీసుకు వచ్చి, తమను తాము గొప్ప వారిగా చెప్పుకొనే అనామకులే ఎక్కువగా కన్పిస్తున్నారక్కడ. కాంగ్రెస్, టిడిపిల నుంచి ఒక స్థాయి కల్గిన నాయకుడు పార్టీలో చేరాలని ఉత్సాహపడినా, రమ్మని పిలిచేవారు, ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చేవారు ఎవరూ లేరు. జిల్లాల స్థాయిలో రాజకీయ పరిస్థితులు, వ్యక్తుల మీద అవగాహన కల్గినవారు ఆ బృందంలో ఎవరూ లేకపోవడం పెద్ద లోపంగా కన్పిస్తున్నది.

తరువాయి 14వ పేజీలో

## చిరుపై వైఎస్ ఆశ

చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఎంత బలపడితే తమకు అంత లాభమని అంచనా వేస్తున్నారు కాంగ్రెస్ వ్యూహకర్తలు. విచిత్రంగా కన్పించినా ఇది నిజం. గొర్రె కొవ్విందంతా గొల్లవాడికి లాభమన్న సూత్రం ఆధారంగా నడుస్తున్న అంచనాలివి.



తెలుగుదేశం పార్టీకి పటిష్టమైన కార్యకర్తల వ్యవస్థ వుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కానీ, సిట్టింగ్ ఎమ్మెల్యేలు, స్థానికనేతల పట్ల అసంతృప్తితో కాంగ్రెస్‌కు దూరమయ్యే వర్గాల వారు కానీ తెలుగుదేశం పార్టీ వైపు మళ్లితే ప్రమాదం. చిరంజీవి కేవలం సినీ గ్లామర్ మీద ఆధారపడుతున్నాడు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఆయన కొంత పంచు

తరువాయి 14వ పేజీలో

## అవినీతికి పరాకాష్ట ఎపి భవన్ అమ్మకం

ఢిల్లీలోని ఎపి భవన్‌ను నాగార్జున గ్రూప్ సంస్థలకు అమ్మి పారేశాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి. గత నాలుగేళ్లుగా ప్రభుత్వ భూములు, ఆస్తులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులను ప్రైవేట్ వ్యక్తులకు దోచి పెట్టడంలో ముఖ్యమంత్రి చూపుతున్న బరితెగింపు ధోరణి తెల్సిందే. కొన్ని లక్షల కోట్ల రూపాయల ప్రజల ఆస్తులు ఇప్పటికే పరాధీనమై పోయాయి. ఆ బందిపోటుతనానికి పరాకాష్ట ఎపి భవనం అమ్మకం. ఢిల్లీ నడిబొడ్డున, రాష్ట్రపతి భవన్, పార్లమెంటు భవంతులకు అత్యంత సమీపంలో వున్న రాష్ట్ర ప్రజల ఆస్తి ఇది. 20 ఎకరాల విస్తీర్ణంలో వుందది. ఢిల్లీ ధరలతో పోల్చిస్తే దాని విలువ ఎన్ని వేల కోట్ల రూపాయలో లెక్క పెట్టడం కష్టం. దేశ రాజధానిలో తమ స్వంత ఇంటి వలె భావిస్తారు ఢిల్లీకి వచ్చిపోయే ఆంధ్రులు. దానికి చాలా చరిత్ర కూడా వుంది. అటువంటి ప్రతిష్ఠాకరమైన ప్రజల ఆస్తిని ప్రైవేటు వ్యక్తుల పరం చేయడం అన్యాయమని కాంగ్రెస్‌వాదులు కూడా బాధ పడుతున్నారు. కానీ ధన దాహంతో తపిస్తున్న

తరువాయి 14వ పేజీలో

డా॥ జి. కొండారెడ్డి దంతవైద్యశాలకు ప్రభుత్వ గుర్తింపు



అత్యంత ఆధునిక దంతవైద్య పరికరాలు,
సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలు, సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు
కల్గిన మీ కొండారెడ్డి దంతవైద్యశాలను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రెఫరల్ హాస్పిటల్ గా
గుర్తించడం ఎంతో గర్వకారణం, ఆనందదాయకం.


డా॥ ఇ. ప్రసాద్‌రెడ్డి MDS
Cons. Prosthodontist
ఇంప్లాంట్స్ స్పెషలిస్ట్


డా॥ జి. మదన్‌మోహన్‌రెడ్డి MDS
Oral & maxillofacial surgeon
నోరు, దవడలు, ముఖము
శస్త్రచికిత్స నిపుణులు


డా॥ జి. దివ్యారెడ్డి MDS
Orthodontist
పళ్ళ వరుసలు, హెచ్చుతగ్గులు
సరిచేయు నిపుణులు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు వారి కుటుంబసభ్యులకు, రిటైర్డ్ ఉద్యోగులకు
రీయింబర్స్‌మెంట్ సదుపాయం కలదు. (నెం.18657/LCB/2007)

డా॥ కొండారెడ్డి సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
బృందావనం, నెల్లూరు. ఫోన్ : 0861 - 2327235

# సొసైటీ భూములకు పరిహారమేదీ?

కృష్ణపట్నం పోర్టు అభివృద్ధికి గాను తమ అనుమతి లేకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ మండలంలోని మోడల్, రామచంద్ర, పట్టాభిరామ, రామకృష్ణ సొసైటీలకు చెందిన 600 మంది లబ్దిదారులు పోర్టు

### కృష్ణపట్నం నిర్వాసితుల నిరసన

వద్ద గత నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. సర్వే నెంబర్ 1709 లోని తమ భూములకు నష్టపరిహారం చెల్లించే వరకు ఆందోళన విరమించేది లేదని సొసైటీల లబ్దిదారులు భీష్మించుకొని వున్నారు. వీరి ఆందోళన, రాస్తారోకోల వలన కృష్ణపట్నం పోర్టుకు ఇనుప ఖనిజాన్ని తీసుకొని వచ్చే లారీలు ఐదు కిలోమీటర్ల మేర బారులు తీరి నిలచిపోయాయి. గత నాలుగు రోజులుగా సొసైటీలకు చెందినవారు చేస్తున్న ఆందోళన వల్ల లారీ డ్రైవర్లు పలు

కొరవ 14వ పేజీలో




నెల్లూరులో జరిగిన విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి, ప్రక్కన జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధనరెడ్డి, కలెక్టర్ రామ్‌గోపాల్, డిఆర్‌డిఏ పిడి చెన్నకేశవరావు.

# మోటారు దొంగలు దొరికారు!

బుచ్చి, కొడవలూరు మండలాల్లో రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుండిన మోటారు దొంగలను ఎట్టకేలకు పోలీసులు పట్టుకొన్నారు. ఆయా మండలాల్లో ఇటీవల వరుస మోటారు దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

### పోలీసులు పని చేస్తున్నారు

కొన్ని నెలలుగా ఈ దొంగలు తప్పించుకొని తిరుగుతున్నారు. ఇటీవల పోలీసులు ఈ దొంగలపై ప్రత్యేక నిఘా పెట్టడంతో దాసరిపాళెం క్రాస్‌రోడ్డు వద్ద ముగ్గురు సభ్యులు గల దొంగల ముఠా పోలీసులకు చిక్కింది. యల్లాయపాళెంకు చెందిన షేక్ మీరామొయిద్దీన్, షాజహాన్, పాటూరికి చెందిన అత్తిపాటి రవిలు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో మోటారు దొంగతనాలు చేస్తుండేవారు. వీరు గడ్డివాముల్లో దాచిన 30 మోటార్లను పోలీసులు స్వాధీనం చేసుకొ

కొరవ 14వ పేజీలో

# కలువాయిని వణికిస్తున్న అతిసార!

జిల్లాలోని పలు ప్రాంతాలలో ఇటీవల అతిసారవ్యాధి ప్రబలుతున్న విషయం తెలిసిందే. కలువాయి మండలంలోనూ ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా వుంది. పడమటివీధిలో అతిసార విజృంభించడంతో ఇప్పటికే 30 మంది వరకు ఆస్పత్రుల పాలయ్యారు. చుట్టుప్రక్కల ప్రాంతాలలోని వారు వాంతులు, విరోచనాలకు గురై వైద్యచికిత్స చేయించుకొంటున్నారు. పలువురు రోగులకు కలువాయిలో వైద్యం చేయించినా వ్యాధి తగ్గుముఖం పట్టకపోవడంతో నెల్లూరుకు తరలించారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఈ వ్యాధి బారిన పడుతుండడంతో పలు ప్రైవేట్ ఆస్పత్రులు కిటకిట లాడుతున్నాయి. త్రాగు

### వందల మంది ఆసుపత్రుల పాలు

నీరు కలుషితం కావడంతో అతిసార ప్రబలినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. రోజురోజుకు వ్యాధి తీవ్రమౌతున్నా వైద్య సిబ్బంది, పంచాయితీ సిబ్బంది స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని పెన్నబద్వేలి, తిరుమలపాడులలో కూడా ఈ వ్యాధి ప్రభావం అధికంగా వుంది.

### ఆగిన నిర్మాణాలు

బిల్లులు మంజూరులో జాప్యం, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా వెంకటాచలం మండలంలోని ఇందిరమ్మ గృహాల నిర్మాణం నత్తనడకన సాగుతున్నది. రెండవ విడత ఇందిరమ్మ పథకం క్రింద చేపట్టిన నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులు తొందర పెడుతున్నా గృహ నిర్మాణ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో నిర్మాణాలు అర్ధాంతరంగా

కొరవ 14వ పేజీలో



నెల్లూరు సండేమార్కెట్ వద్ద ఇందిర మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. ప్రక్కన డాక్టర్ దంపతులు కొండా వివేకానందరెడ్డి, లక్ష్మిప్రియరెడ్డి వున్నారు.




ది నెల్లూరు ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్సు అసోసియేషన్ నేతృత్వంలో ఎంసిఏ చదువుతున్న టి.స్వాతికి ఆర్థిక సహాయం అందజేస్తున్న అమరా మోహన్‌రావు. ప్రక్కన తులసి సుధాకరరావు, కె.శోభన్‌బాబు వున్నారు.

# రెండువేలిస్తే తెల్లకార్డు!

ఆశకు అంతుండదు. ఉచితంగా వస్తున్నదంటే ఎంతటికైనా దిగజారే పరిస్థితి సమాజంలో ఎక్కువవుతున్నది. పేద, దిగువ తరగతి వర్గాలను ఆదుకొనేందుకు ప్రభుత్వం తెల్లరంగు రేషన్‌కార్డులను ప్రవేశపెట్టింది. అలాగే వార్షిక ఆదాయం ఎక్కువ వచ్చేవారికి గులాబీరంగు కార్డులు ఇచ్చి చౌకదుకాణాల ద్వారా కిరోసిన్ అందజేస్తుంటుంది. ఇటీవల ప్రభుత్వం కనీస ఆదాయ పరిమితిని పెంచడంతో తెల్లరంగు రేషన్‌కార్డులు పొందేందుకు అధిక సంఖ్యలో జనం దరఖాస్తు చేసుకొంటున్నారు. దీంతో అవినీతి పెచ్చుమీరింది. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో తెల్లరేషన్ కార్డులను అక్రమంగా పొం

### బుచ్చి రెవెన్యూ ఉద్యోగుల ఘనతిది.

దేందుకు ధనవంతులు సైతం పోటీ పడుతుండడంతో దళారులు రంగప్రవేశం చేసి జేబులు నింపుకొంటున్నారు. మండలంలో ఇప్పటికే 16,400 తెల్ల కార్డులు, 4,200 గులాబీకార్డులు వున్నాయి. ఇవి కాకుండా అంత్యోదయ, అన్నపూర్ణ పథకం క్రింద కార్డులు వున్నాయి. క్రొత్తగా తెల్లరేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకొనే వారి సంఖ్య ఎక్కు

కొరవ 14వ పేజీలో

# బుచ్చిలో 'చిరు' ప్రభంజనం!

చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలోకి జిల్లావ్యాప్తంగా వలసలు ప్రారంభమయ్యాయి. పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి చిరంజీవి పార్టీలోకి చేరుతున్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోనూ చిరంజీవి ప్రభంజనం కనిపిస్తున్నది. నిన్నమొన్నటి వరకు చిరంజీవి పార్టీ వలన ఏమీ ఇబ్బంది లేదని ధీమాగా వున్న ప్రధాన రాజకీయ పార్టీల్లోను కలవరం పుడుతున్నది. ప్రధానంగా మండల తెలుగుదేశం పార్టీల నుంచి వలసలు అధికంగా వుండగా, కాంగ్రెస్, సిపిఎం, బిజెపి పార్టీలలోనూ ఈ ప్రభావం కన్పడుతోంది. తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ టంగుటూరి

### అన్ని పార్టీల నుంచి వలసలు

మల్లిఖార్జునరెడ్డి, వవ్వేరు గ్రామానికి చెందిన నాయకుడు, ప్రస్తుత వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్‌గా వున్న జొన్నలగడ్డ నారపనాయుడు, మాజీ ఛైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, దేశం మాజీకన్వీనర్ నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపిటిసి ద్వారకనాథ్‌రెడ్డి చిరు పార్టీ తీర్థం పుచ్చుకొనేందుకు రంగం సిద్ధం చేసుకొన్నట్లు సమాచారం. కొద్ది

కొరవ 14వ పేజీలో




నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర యోగా ఫెడరేషన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బాలికల సబ్ జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి పొందిన నెల్లూరు అమ్మాయి ఐశితరెడ్డికి బంగారు పతకం అందిస్తున్న పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్

# పన్ను కట్టని ప్రభుత్వ శాఖలు




ఎఫ్‌సిఐ కూడా పన్నుకట్టకుంటే ఎలా?

నెల్లూరు కార్పొరేషన్ ప్రజల సంక్షేమార్థం ఏ పనులు చేయకపోయినా పన్నుల రూపంలో బాగానే వసూళ్లు చేస్తుంది. అయితే వివిధ ప్రభుత్వ శాఖల నుంచి కోట్లాది రూపాయలు బకాయిలు వసూలు చేయ

### ఇదేమి చోద్యం

డంలో మాత్రం నెల్లూరు కార్పొరేషన్ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని చెప్పొచ్చు. రెవిన్యూ, సాంఘిక సంక్షేమ శాఖ, అటవీ శాఖ, భారత ఆహార సంస్థ, జిల్లా పరిషత్, పోలీసుశాఖలు కార్పొరేషన్‌కు పన్ను రూపంలో మూడు కోట్లు బకాయిపడి వున్నాయి. పోలీసు శాఖ బకాయిలు 30లక్షల మేర వున్నాయి. రావాల్సిన పన్నులు చూసి గుండెలు బాదుకోవడం మినహా కార్పొరేషన్ ఏమీ చేయలేని అసహాయ స్థితిలో వుంది. కార్పొరేషన్ నడపను నెలకు కోటి రూపాయలు కావాలి. ఉద్యోగులకే 60 లక్షల రూపాయలు జీతాలుగా చెల్లించాలి. ప్రజారోగ్య సిబ్బందికి నాలుగు నెలలకు పైగా జీతాలు బకాయిలున్నాయి. కార్పొరేషన్‌లో వెన్నెముక వున్న అధికారులు లేకపోవడం, పరిపాలకులు బోగుబదులు కావడం ప్రభుత్వశాఖలు పన్ను చెల్లింపులకు ఆసక్తి ప్రదర్శించడంలేదు.



# రేషన్ బియ్యం హాంఫట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలను ఆదుకోను ప్రవేశపెడుతున్న పథకాలన్నీ స్వార్థపరుల వల్ల అనుకొన్న లక్ష్యం సాధించలేక పోతున్నాయి. ముఖ్యమంత్రి దత్తపుత్రిక రెండు రూపాయలకే కిలో బియ్యం పథకంలో భాగంగా సరఫరా అవుతున్న బియ్యానికి రెక్కలొస్తున్నాయి. పేదలకు దక్కాల్సిన బియ్యాన్ని దళారులు, మిల్లర్లు ఒక పథకం ప్రకారం స్వాహా చేస్తున్నారు. స్టాక్ పాయింట్ల వద్దే రెండు రూపాయల కిలో బియ్యాన్ని దళారులు, డీలర్లు బేరం కుదుర్చుకుని ఎంపిక చేసిన మిల్లులకు తరలిస్తున్నారు. అక్కడ పాలిష్‌పట్టి బస్తాలు మార్చి చెన్నై, కర్నాటక, కేరళకు పంపేస్తున్నారు. కావలి కేంద్రంగా ప్రక్క జిల్లాకు సంబంధించిన ఒక ఎమ్మెల్యే అండదండలతో జిల్లాలో ఈ వ్యాపారం జరుగుతుంది. ఎవరో ఒకరు ఇస్తున్న సమాచారంతో కావలి తహశీల్దార్ ఈ అక్రమ బియ్యం లారీ

### చోద్యం చూస్తున్న వున్నతాధికారులు

లను పట్టుకొంటున్నా ప్రతి రాత్రి ఒక పథకం ప్రకారం ఈ లారీలు కావలి నుంచి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్నాయి. తెల్లకార్డు కల్గిన కుటుంబంలోని ఒక్కో సభ్యునికి ఐదు కిలోల బియ్యం ఇవ్వాల్సి వుండగా కోటా తగ్గించి నాలుగు కిలోలు ఇస్తున్నారు. ఇది నెలలో రెండు, మూడు రోజులు మాత్రమే. రేషన్‌కార్డులు కల్గిన సగం మంది కూడా జిల్లాలో బియ్యం తీసుకోవడం లేదంటే ఆశ్చర్యపోక తప్పదు. ప్రభుత్వం ఎస్‌జిఆర్‌వై ఇతరత్రా పథకాలకు ఇచ్చే బియ్యం కూలీలకు ఇవ్వడం లేదు. మొత్తం మీద అన్ని ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నాలుగైదు కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం పక్క రాష్ట్రాలకు తరలిపోతుంది. ఈ వ్యవహారాలను పర్యవేక్షించాల్సిన జాయింట్ కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారులు స్టాక్ పాయింట్లు, రేషన్‌షాపులపై తనిఖీలే మర్చిపోయారు.



రామ్మూర్తినగర్‌లో ఇటీవల పట్టుబడ్డ వ్యభిచారులు.

# శివారు ప్రాంతాల్లో చీకటి కార్యకలాపాలు

## నగరంలో నిశ్శబ్దంగా వ్యభిచారం

నెల్లూరు నగర శివారు ప్రాంతాల్లో చీకటి కార్యకలాపాలు ఊపందుకొన్నాయి. ఎవరు చూడరని, చూసినా పట్టించుకోరన్న ధీమాతో కొంత మంది వ్యక్తులు ఈ ప్రాంతాలను ఎంపిక చేసుకొంటున్నారు. పేకాట ఆడడం, మద్యం సేవించడం, వ్యభిచరించడం వంటి అసాంఘిక కార్యకలాపాలన్నీ చేస్తున్నారు. కోవూరు జాతీయ రహదారి నుంచి కొండాయపాలెం జంక్షన్ వరకు రోడ్ల ప్రక్కనున్న ఖాళీ స్థలాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. వీటిని చూసి ఈ ప్రాంతాల్లోని ఇంజనీరింగ్ కళాశాలకు వచ్చే విద్యార్థినీ, విద్యార్థులకు ఏ సమస్యల్లో పడతారోనన్న భయాన్ని వీరి తల్లి తండ్రులు వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి కార్యకలాపాల్లో భాగంగా ఈ ప్రాంతంలో రెండు హత్యలు జరిగాయి. ఓ అమ్మాయిపై అత్యాచారయత్నం జరిగింది. ఒక యువకుడి మృతదేహం దొరికింది. పోలీసులు ఐరన్‌ఓర్, పశువుల లారీల వద్ద మామూళ్లు వసూలు చేసుకోవడం మినహా పెట్రోలింగ్‌ను మర్చిపోవడంతో శివారు ప్రాంతాలలో సంఘవిద్రోహ చర్యలు ఎక్కువయ్యాయి.

# నెల్లూరులో రియల్ బ్రోకర్ల హవా!



నెల్లూరులో గత ఐదారు నెలలుగా రియల్‌ఎస్టేట్ వ్యాపారం ఊపందుకోవడంతో బ్రోకర్ల హవా జోరుగా వుంది. పనికిమాలిన స్థలాలు, పెంటకుప్పలు, డిఫార్మ్ పట్టాలు, పోరంబోకులు, కాల్వ చుట్టుప్రక్కల స్థలాలను బ్రోకర్లు మాయమాటలు చెప్పి జనానికి కట్టబెట్టేస్తున్నారు. కృష్ణపట్నం భూముల పరిహారం పొందిన రైతులతోపాటు ఉద్యోగులు, మధ్యతరగతీయులు నగరంలో కొద్దోగొప్పో భూమి వుంటే బాగుంటుందని ఆశ పడుతున్నారు. ఈ ఆశనే బ్రోకర్ల పెట్టుబడి. నెల్లూరు పాత నగరంలో ఎక్కడా ఖాళీ స్థలాలు లేవు. వున్నా అంకణం లక్ష నుంచి రెండు లక్షల వరకు పలుకుతుంది. మాగుంట లే అవుట్‌లో అపార్ట్‌మెంట్ 30 లక్షలు. మూలాపేటలో అంకణం 70 వేల నుంచి లక్ష పలుకుతుంది. ప్రభుత్వం డిఫారమ్ పట్టాలిచ్చిన పొదలకూరురోడ్డులోని

### చెత్త ప్లాట్లలో వైకుంఠం చూపుతున్నారు

స్థలాలన్నీ అంకణం 70 నుంచి 80వేల వరకు పలుకుతున్నాయి. ఈ స్థలాల వెనుక రైతువారి పట్టాలంటూ చెరువు స్థలాలను అంకణం 40వేల రూపాయలకు అమ్ముతున్నారు. సుజాతమ్మకాలనీ, నిప్పో వెనుక, పోస్టల్‌కాలనీ, వేదాయపాళెం, అయ్యప్పగుడి ప్రాంతాల్లో అంకణం 60వేల నుంచి 80 వేలుగా బ్రోకర్లు కృత్రిమ రేట్లు సృష్టిస్తున్నారు. భక్తవత్సల్‌నగర్‌లోనూ అంకణం 50 వేలు పలుకుతుంది. మినీబైపాస్, రామలింగాపురం, హరనాథపురం, ఆదిత్య నగర్, బాలాజీనగర్, ఎన్టీఆర్‌నగర్‌లోని పనికిమాలిన స్థలాలు విపరీతంగా రేటు పెరిగిపోయాయి. ఈ రేట్ల పెంపుదలకు బ్రోకర్లే కారకులు. గత 15 రోజులుగా పక్కా డాక్యుమెంట్లు వుంటేనే రిజిస్ట్రేషన్లు చేస్తుండడంతో నెల్లూరు రిజిస్ట్రార్‌పై మెటికలు విరుస్తున్నారు. ప్రజలకు

తరువాయి 14వ పేజీలో





# ఉత్తరక్రియలు

మా అభివృద్ధికి కారకులు

**శ్రీ మారంరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారు**

తేది 15-09-2008 సోమవారం

మధ్యాహ్నం 2-18 గంటలకు స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు చిరశాంతిని

కలుగచేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తరక్రియలు**

తేది 25-09-2008 గురువారం పెద్దకర్మ

తాటాకులదిన్నె గ్రామంలో జరుగును.

బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

భార్య

మారంరెడ్డి సుగుణమ్మ

కుమారులు - కోడళ్ళు

నరేంద్రనాథ్‌రెడ్డి - సురేఖ

దేవేంద్రనాథ్‌రెడ్డి - మంజుల

కుమార్తె - అల్లుడు

గుండ్రా పద్మావతి - డాక్టర్ మధుసూధన్‌రెడ్డి

మరియు

మనుమలు - మనుమరాండ్రు

స్వర్గీయ మారంరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారు

తాటాకుల దిన్నె

Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06
16 ZAMINRYOT WEEKLY - NELLORE 19-9-2008



నాగార్జున సాగర్ రెండో దశ సాధనకై

శ్రీ మాదాల జానకిరామ్ చేస్తున్న

# మహా పాదయాత్ర

జయప్రదం చేయండి

ముఖ్యఅతిథులు :

డాక్టర్ జయప్రకాష్ నారాయణ, అధ్యక్షులు, లోకసత్తాపార్టీ

డాక్టర్ కె. నారాయణ, సిపిఐ రాష్ట్రకార్యదర్శి

డాక్టర్ మైసూరారెడ్డి, రాజ్యసభసభ్యులు, తెలుగుదేశంపార్టీనాయకులు

డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ నాయకులు



కురిచేడులో సెప్టెంబర్ 22న
ప్రారంభ కార్యక్రమమునకు విచ్చేయుచున్న
అఖిలపక్ష నాయకులకు

స్వాగతం - సుస్వాగతం

కరువుసీమ కర్షకులకోసం చేస్తున్న పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ...

పొట్లూరి శ్రీనివాసులు, కన్వీనర్, నాగార్జున సాగర్ జలాల సాధన సమితి.



శ్రీమతి పార్లపల్లి అన్నపూర్ణమ్మ

# ఉత్తరక్రియలు

మా ఇంటి మహలక్ష్మి, సద్గుణాలన్నీ మూర్తీభవించిన మంచి మనిషి
ఓర్పు, నిదానము, ఆదరణ, ఎవ్వరి మనస్సు నొప్పించని ఆదర్శమూర్తి
మా కుటుంబవృద్ధికి ఎంతో సేవ చేసిన సాధ్వీమణి

శ్రీమతి అన్నపూర్ణమ్మ

తేది 11-09-2008 గురువారము ఉదయం గం॥ 9-10 నిమిషములకు
మమ్ములను వీడి దైవ సాన్నిధ్యము చేరారు.
ఆమె ఆత్మకు శాంతికలగాలని అశ్రునయనాలతో భగవంతుని ప్రార్థిస్తున్నాం.

ఉత్తరక్రియలు :

తేది 24-09-2008 బుధవారము రాత్రి శిలాప్రతిష్ఠ
తేది 25-09-2008 గురువారము శిలోద్వాసన
నెల్లూరు, రామలింగాపురం - డోర్ నెం. 16-3/96లోని మా స్వగృహము
నందు జరుగును. కావున తెలియచేయడమైనది.

భర్త :
పార్లపల్లి రాజగోపాలయ్య, B.E (Retired Executive Engineer)

కుమారుడు :
పార్లపల్లి వెంకట శ్రీనివాసరావు, M.S.U.S.A

కోడలు :
Dr. పద్మ U.S.A

కుమార్తెలు :
పెనుబల్లి నిర్మల
ఇమ్మానేని సౌజన్య, U.S.A

అల్లుళ్ళు :
పెనుబల్లి బాబునాయుడు, M.D, A.P Co-Operative sugars
Dr. ఇమ్మానేని తులసి ప్రసాదరావు U.S.A

మనుమలు : పి.వి. రామక్రిష్ణ, పి. కృష్ణసుమంతు, పి. అఖిల్ U.S.A

మనుమరాలు : ఇమ్మానేని సుప్రియ, U.S.A

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.